VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 82
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
ఆదివారం 3 ఆగష్టు 2025

# సూపర్ సిక్స్ - సూపర్ సక్సెస్

- అన్నదాత సుఖీభవ పథకం నిధులు విడుదల చేసిన సీఎం
- రైతుల ఖాతాలకు తొలివిడతగా రూ.7 వేల చొప్పున జమ
- 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది
- రైతును రాజు చేయాలన్నదే కూటమి లక్ష్యం
- టెక్నాలజీ ద్వారా పంటలపై సూచనలు
- వచ్చే సీజన్‌కు వెలుగొండ ఫేజ్ 1 పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా నీళ్లు
- రాజకీయ ముసుగేసుకున్న నేరస్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- ప్రకాశం జిల్లా దర్శిలో పచ్చని పొలాలు, రైతన్నల మధ్య అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ప్రారంభించిన సీఎం చంద్రబాబు







**దర్శి,కలంకౌంటర్ :** రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏ పంట వేస్తే లాభాలు వస్తాయన్నది అధ్యయనం చేసి వారికి సూచనలు జారీ చేస్తామని వెల్లడించారు. సూపర్ సిక్స్ లో ప్రధాన హామీ అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రకాశం జిల్లా, దర్శి మండలం, వీరాయపాలెంలో ప్రారంభించారు. పచ్చని పొలాల్లో రైతుల మధ్య కూర్చుని ఈ కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. కర్షక సోదరులతో కలిసి పథకాన్ని ప్రారంభించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 46,85,838 మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రైతులతో కాసేపు ముచ్చటించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో గత ప్రభుత్వానికి...కూటమి ప్రభుత్వానికి గల వ్యత్యాసం ఎంత మేర ఉందో చూడాలని సీఎం అన్నారు. ఎన్నికల్లో చేసిన ప్రకటన మేరకు రైతులకు ఏటా రూ.20,000 వేలు ఇస్తామన్న హామీని నెరవేర్చామన్నారు. ఈ పథకం ద్వారా 3 విడతల్లో రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేస్తామని సీఎం స్పష్టం చేశారు.

**రైతుల కళ్లలో ఆనందం చూశా..** అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇలా పచ్చని పొలాలు, దేశానికి అన్నం పెట్టే రైతుల మధ్య ప్రారంభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. 'రైతు కళ్లల్లో ఆనందాన్ని నేరుగా చూస్తున్నాను. రైతు ఎప్పటికీ రాజే. కరోనా వంటి విపత్తులోనూ అన్నదాత నాగలి చేతపట్టి పొలంలో పనిచేశాడు. ఎన్ని కష్టాలున్నా రైతులు బాగుండాలనేది నా కోరిక. ఎన్నికలకు ముందు విధ్వంస, సైకో పాలనతో అందర్నీ ఇబ్బంది పెట్టి వారు ఆనందపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టే సూపర్ సిక్స్ అమలు నాకు మాటల్లో చెప్పలేని సంతోషాన్నిస్తోంది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరింది. మొదటి విడతలో రాష్ట్ర వాటాగా ఒక్కో రైతుకు రూ.5,000 చొప్పున జమ చేశాం. దీనికోసం రూ.2,343 కోట్ల నిధుల్ని కేటాయించాము. మొదటి విడతలో కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.2,000 చొప్పున రూ.832 కోట్లు ఇస్తోంది. మొదటి విడతలో కేంద్రం-రాష్ట్ర వాటాలు కలిపి ఒక్కో రైతుకు రూ.7,000 జమ చేశాం. ఈ విడతలో రైతులకు రూ.3,175 కోట్ల మేర లబ్ది కలుగుతోంది." అని సీఎం తెలిపారు.

**సందేహాల నివృత్తికి పోర్టల్, టోల్ ఫ్రీ నెంబర్ ..** పథకం అమలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఫిర్యాదులు, సందేహాలు ఉన్నా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లోని ఆర్ఎస్ కే లాగిన్ ద్వారా తెలుసుకోవచ్చని ముఖ్యమంత్రి స్పష్టం

- 2లో

VAARAHI
— SILKS —
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON INSTAGRAM FACEBOOK






# సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు

**- జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత**



**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో కీ?శే?లు బళ్ళారి రాఘవ జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ పి. సౌమ్యలత ముఖ్య అతిథిగా హాజరై, కీ?శే?లు బళ్ళారి రాఘవ చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ - కీ.శే.లు బళ్ళారి రాఘవ తెలుగు కళా రంగానికి విశేషమైన సేవలందించారన్నారు. నాటక రచనలతో సమాజంలో విప్లవాత్మకమైన మార్పులను బళ్ళారి రాఘవ తీసుకొచ్చారన్నారు. ఉపాధ్యాయునిగా, న్యాయవాదిగా, పబ్లిక్ ప్రాసిక్యూటరుగా, రాజకీయ నాయకునిగా విభిన్నమైన రంగాల్లో తన ప్రతిభను చాటుకొన్నారన్నారు. బ్రిటీషు ప్రభుత్వం బళ్ళారి రాఘవను "రావు బహద్దూర్" అని బిరుదునిచ్చిందన్నారు. పౌరాణిక నాటకాల్లో పద్యాల వినియోగం తారా స్థాయిలో పెరిగిందని, వీటిని తగ్గించి, నటనకు ప్రాధాన్యత కల్పించే విధంగా పాత్రలను తీర్చిదిద్దానన్నారు. అంతేకాకుండా, నాటకాల్లో స్త్రీలను ప్రోత్సహించి నాటక రంగానికి, తద్వారా సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చారని అదనపు ఎస్పీ పి. సౌమ్యలత అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బీ సిఐ బి.సుధాకర్, ఆర్ఎస్ఐ ఎన్ .గోపాలనాయుడు, ఎఓ పి.శ్రీనివాసరావు, ఆఫీసు పర్యవేక్షకులు టి.రామకృష్ణ, వెంకటలక్ష్మి ,పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒడిస్సా నుండి కేరళకు గంజాయిని తరలిస్తుండగా...

● ఒడిస్సాలో గంజాయి కొనుగోలు ● 145 కిలోల గంజాయి, ఒక బొలెరో వాహనం స్వాధీనం - ఎస్పీ వకుల్ జిందల్







**విజయనగరం జిల్లా,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా ఎల్.కోట పోలీసులకు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఒరిస్సా నుండి కేరళ రాష్ట్రానికి బొలెరో వాహనంలో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 71ప్యాకెట్లలోగల 145కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండుకు తరలిస్తున్నట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఎల్.కోట పోలీసులకు రాబడిన ఖచ్చితమైన సమాచారంతో ఆగస్టు 1న గొల్జాం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేపట్టి, ఒరిస్సా నుండి కేరళ రాష్ట్రానికి బొలెరో వాహనంలో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 71 ప్యాకెట్లులోగల 145 కిలోల గంజాయి, కెవిఎల్ 10పి 9473 నంబరుగల బొలెరో వాహనంను సీజ్ చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. పట్టుబడిన నిందితుల్లో (ఎ-1) ఒడిస్సా రాష్ట్రం కోరాపుట్ జిల్లా పదువ మండలం కుదుబ్ గ్రామానికి చెందిన దంబు శిరగం ఏ కృష్ణ (21 సం.లు) (ఎ-3) కేరళ రాష్ట్రం ఖసర్గాడ్ మంజెవరం మండలం హెరీసంగలి గ్రామానికి చెందిన మొహమ్మద్ షఫీక్ (36 సం.లు)గా విచారణలో గుర్తించామన్నారు. నిందితుడు (ఎ-3) కేరళ రాష్ట్రం ఖసర్గాడ్ మంజెవరం మండలం హెరీసంగలి గ్రామానికి చెందిన అబుబాకర్ సిద్దికి (ఎ-2) ఆదేశాలతో గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలో (ఎ-1) దంబు శిరగం అలియాస్ కృష్ణ వద్ద కొనుగోలుచేసి బొలెరో వాహనంలో కేరళకు తరలిస్తుండగా చేస్తుండగా ఎల్.కోట పోలీసులు గొల్జాం వద్ద వాహన తనిఖీలు చేపట్టి, పట్టుకున్నారన్నారు. బొలోరో వాహనంతోపాటు 145 కిలోల గంజాయిని సీజ్ చేసామన్నారు. కేరళ రాష్ట్రం ఖసర్గాడ్ మంజెవరం మండలం హెరీసంగలి గ్రామానికి చెందిన (ఎ-2) అబుబాకర్ సిద్దికిని త్వరలో పట్టుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితులను రిమండుకి తరలించామన్నారు. నిందుతులపై ఫైనాన్సియల్ ఇన్విస్టిగేషను, పిట్ ఎన్.డి.పి.ఎస్. చట్టం ప్రకారం దర్యాప్తు చేస్తామని, పి.డి.చట్టంను కూడా ప్రయోగిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్టు, గంజాయిని సీజ్ చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పల నాయుడు, ఎల్.కోట ఎస్ఐ నవీన్ పడాల్ , పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమం లో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పల నాయుడు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ఎల్.కోట ఎస్ఐ నవీన్ పడాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# టీడీపీ డీఎన్ఏ లోనే సంక్షేమం ఉంది : కనపర్తి.




**మోపిదేవి,కలంకౌంటర్ :** బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అవనిగడ్డ తెదేపా పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. మోపిదేవి మండలం మోపిదేవి ప్రధాన సెంటర్ నందు జరిగిన అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి, జయహో చంద్రన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కనపర్తి మాట్లాడుతూ ఎన్నికల్లో రైతన్నలకి ఇచ్చిన మాట ప్రకారం తొలివిడత నిధులు వారి ఖాతాల్లో జమ చేయటం జరిగిందన్నారు. మొదటి సంవత్సరంలోనే 80 శాతం హామీలను నెరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నేతలు బోబ్బా గోవర్ధన్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నడుకుదుటి జనార్ధన్, తెలుగుదేశం పార్టీ నాయకులు రావి నాగేశ్వరరావు రావి రత్నగిరి జనసేన మండల పార్టీ అధ్యక్షులు పుషాడపు రత్న గోపాల్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సనక ప్రశాంత్ మేకనపల్లి నరేష్ మహిళా తెలుగుదేశం పార్టీ నేతలు నేతలు జనసేన పార్టీ నేతలు పాల్గొన్నారు.

# పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు స్థాయికి విస్తీర్ణం పెరగాలి - ఎం ఎల్ ఏ మండలి బుద్ధ ప్రసాద్







**మోపిదేవి,కలంకౌంటర్ :** పామాయిల్ పరిశ్రమ ఏర్పాటు స్థాయికి సాగు విస్తీర్ణం పెరగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. శనివారం మోపిదేవి మండలం బొబ్బర్లంకలో జిల్లా ఉద్యానవన శాఖ, 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రయివేటు లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ మేళా -2025 జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి గ్రామంలో నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టిన రైతు మత్తి కృష్ణారావు రెండు ఎకరాల భూమిలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలను సైతం తట్టుకుని నిలబడే ఆయిల్ పామ్ సాగు పట్ల రైతులు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. పామాయిల్ విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న పరిస్థితిలో మన దేశంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెరిగితే విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పామాయిల్ అవసరం గణనీయంగా తగ్గించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దీంతోపాటు అవనిగడ్డ నియోజకవర్గంలోని ఏకైక పరిశ్రమ కెసిపి షుగర్స్ మూత పడిన నేపథ్యంలో ఈ ప్రాంతంలో పామాయిల్ పరిశ్రమ స్థాపనకు అనుగుణంగా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగేందుకు రైతులు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు మనదేశంలో ఆయిల్ పాం సాగు, ఔషధ మొక్కల సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగాల్సిన ఆవశ్యకతను గతంలో తరచూ ప్రస్తావించేవారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ఎంఈఓ-ఓపీ పథకం ద్వారా రూ.11 వేల కోట్లు కేటాయించి నూనె ధరల్లో హెచ్చుతగ్గుల నిధి ద్వారా రైతులకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ పథకం 2037 వ సంవత్సరం వరకు కొనసాగుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ మొక్కల కొనుగోలుపై రైతులకు నూరు శాతం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. హెక్టారుకు రూ.20 వేల నుంచి రూ.29 వేల వరకూ ఈ రాయితీ లభిస్తుందని వివరించారు. దీంతోపాటు తోటల యాజమాన్యానికి నాలుగేళ్లకు రూ.21వేలు, అంతర్ పంటల సాగుకు నాలుగేళ్లకు రూ.21వేలు ఇస్తున్నట్లు తెలిపారు. పి.ఎం.కె.ఎస్.వై మార్గదర్శకాలకు అనుగుణంగా డ్రిప్ ఇరిగేషన్ కు 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు వర్మీ కంపోస్టు యూనిట్, చాప్టర్ కటర్, పంపుసెట్టు, నీటి నిల్వ నిర్మాణాలు, చిన్న ట్రాక్టర్ కొనుగోలు ఇలా అన్ని విధాలుగా రాయితీలు ఇచ్చి విస్తృత ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జే.జ్యోతి, ఉద్యానవన శాఖ అధికారి రమేష్, జోనల్ మేనేజర్ విక్రమ్, సర్పంచ్ దొప్పలపూడి గంగాభవానీ, సీనియర్ నాయకులు రావి నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, గ్రామ ప్రముఖులు దొప్పలపూడి జగదీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలి - ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



**దర్శి మండలం,కలంకౌంటర్ :** పోతకమూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ చదువుతున్న విద్యార్థులకు గుడ్ & బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, హెల్మెట్ పై కూడా అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థినులకు గుడ్ టచ్ & బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. ఫోన్లో అనవసరమైన/తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని ఉన్నత స్థాయికి చేరుకోని జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు. వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ - 100/112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, సిబ్బంది ఉన్నారు.

# సమాచార హక్కు మీద ప్రకాశం జిల్లా స్థాయిలో టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**కందుకూరు,కలంకౌంటర్ :** సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా కళాశాల విద్యాశాఖ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆ చట్టం మీద అవగాహన కల్పించడం కోసం వివిధ పోటీలు నిర్వహిస్తుంది. ప్రకాశం జిల్లా స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, డిబేట్ వక్తృత్వ పోటీలు నిన్న ఒంగోలులోని దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం పత్తిపత్తి) కందుకూర్ కి చెందిన III బీకాం విద్యార్థిని ఎస్.కె.సైదాబీ వ్యాసరచనలో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా కళాశాల విద్యార్థుల ఆర్.మహేష్ , కే . శివకుమార్, ఎస్ కె. సైదాబీలతో కూడిన క్విజ్ జట్టు జిల్లాస్థాయిలో రెండవ స్థానంలో నిలిచింది. మొదటి స్థానంలో నిలిచిన సైదాబీ, ఆరో తారీఖున గుంటూరులో జోనల్ స్థాయిలో జరిగే పోటీల్లో ప్రకాశం జిల్లా తరపున పాల్గొంటుంది. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్, అధ్యాపక బృందం అభినందించారు.

# డా॥ కొల్లూరి కి అభినందనలు



**పెడన,కలంకౌంటర్ :** అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, సమాజ సేవకులు, ప్రజా సేవకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా చేస్తున్న నిస్వార్థ సేవలకు డా. కొల్లూరి కి అత్యున్నత గౌరవ పురస్కారం లభించింది. హైదరాబాద్ కి చెందిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వ్యవస్థాపకులు కొంపల్లి సత్యనారాయణ సేవా రంగంలో డా. కొల్లూరి ని వైశ్య రత్న జాతీయ అవార్డు కు ఎంపిక చేయడం జరిగింది. హైదరాబాద్ కి చెందిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సంస్థ వారు ఆగస్టు 10న హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డా. కొల్లూరి వైశ్య రత్న జాతీయ అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా , పెడన మండల , పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా ప్రతినిధులతో పాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు డా. కొల్లూరి కి అభినందనలు తెలియజేశారు.

# ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి - సీఐ అన్వర్ భాష



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని కందుకూరు నూతన సీఐ షేక్ అమోర్ భాష అన్నారు. శనివారం ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ప్రతి ఆటో డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండాలని, డ్రెస్ కోడ్ తప్పనిసరి అని, ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా వాహనాలను నడపాలని తెలిపారు. అదేవిధంగా ప్రయాణికుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శివ నాగరాజు పాల్గొన్నారు.

# భారతదేశానికి రైతే వెన్నుముకని, పంటల సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం

**-రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు**





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** భారతదేశానికి రైతే వెన్నుముకని, పంటల సాగు చేసే రైతులకు పెట్టుబడి సాయం అందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకుంటున్నాయని రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా దర్శి లో అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని లాంచనంగా ప్రారంభించి 46.85 లక్షల రైతు కుటుంబాలకు 2,342.92 కోట్ల రూపాయలను విడుదల చేసిన సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో మచిలీపట్నం నియోజకవర్గానికి చెందిన 7,526 రైతు కుటుంబాలకు 5.21 కోట్ల రూపాయల మెగా బ్యాంకు చెక్కును రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ చైర్మన్ మాట్లాడుతూ సూపర్ 6 కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తూ విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 3 వేల రూపాయల పింఛనును 4వేల రూపాయలకు ఒకేసారి పెంచడం జరిగిందన్నారు. తల్లికి వందనం పథకం కింద ఒక ఇంటిలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 15వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించామన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ను జారీ చేశామని త్వరలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్ లను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈనెల 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 18 సంవత్సరాలు దాటిన ఆడబిడ్డలకు ఆడబిడ్డ నిధి పథకం త్వరలో అమలు చేస్తామన్నారు. దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రైతులు బాగుండాలన్నారు. నేడు అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులందరికీ 20 వేల రూపాయలను సాగు కోసం పెట్టుబడి సాయంగా మూడు విడతలుగా అందజేస్తున్నామన్నారు. ఇందులో తొలివిడతగా నేడు ఒక్కో రైతుకు 7000 రూపాయలు ఇస్తున్నామని, అందులో 5000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము, 2000 రూపాయలు కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తున్నాయన్నారు. భారత ప్రధానమంత్రి నేడు 2000 రూపాయల కేంద్ర నిధులను వారణాసిలో విడుదల చేశారన్నారు. జిల్లాలో 1,33,856 రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున మొదటి విడతగా 66.93 కోట్ల రూపాయలు, 1,13,641 రైతు కుటుంబాలకు పీఎం కిసాన్ పథకం కింద ఒక్కొక్కరికి 2,000 రూపాయిలు చొప్పున 22.73 కోట్ల రూపాయలు మొత్తం 89.66 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఒకప్పుడు ప్రపంచంలో మన దేశం వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉండేదన్నారు. ేశంలో రైతులు అధిక వర్షాలు, వర్షాభావం వలన పంటలు నష్టపోయి దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. రైతులకు అనేక రకాల రాయితీలు ప్రభుత్వం కల్పిస్తుందని , మద్దతు దొర కల్పించి దాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటుందన్నారు. వర్షాల వలన పంటలు దెబ్బతింటే నష్ట పరిహారం అందించడంతోపాటు ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో నిబంధనలను కచ్చితంగా అనుసరించి అర్హులైన రైతులను ఎంపిక చేసి వారికి పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. భారత ప్రధానమంత్రి ప్రసంగాన్ని, నిధుల విడుదలను రాష్ట్ర ముఖ్యమంత్రి బ్యాంకు చెక్కుల పంపిణీని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించామన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేడు అమలు చేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మూడు విడతలుగా రైతులకు 20 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తున్నాయన్నారు. అందులో తొలి విడతగా 7వేల రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నామని, అందులో రాష్ట్ర ప్రభుత్వం 5000 రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 2000 రూపాయలు ఇస్తున్నాయన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో 7,526 రైతు కుటుంబాలకు 5.21 కోట్ల రూపాయలను మొదటి విడతగా అందజేస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని కొనియాడారు. సూపర్ సిక్స్ పథకాల్లో అన్ని పూర్తి చేశామని మిగిలిన 18 సంవత్సరాలు నిండిన ఆడబిడ్డలకు 1500 రూపాయల ఆడబిడ్డ నిధి పథకాన్ని కూడా ఈ సంవత్సరంలోగా అమలు చేస్తామన్నారు. మార్కెట్ యార్డులో రైతులు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను భద్రపరుచుకుని 75% రుణాలను పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు పంట సాగు కోసం పెట్టుబడి సాయం మరింత పెంచి ఆదుకుంటునందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు. తమకు సహాయం చేసిన ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రిలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, ఏవో హారిక, స్థానిక నాయకులు లంకె శేషగిరి, తిమోతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

